ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 11.11.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు న్యూఢిల్లీలో 2026 స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులను ప్రదానం చేస్తారు.

2. ఈరోజు కొలంబో జరగనున్న తొలి బిమ్‌స్టెక్ ఆరోగ్య మంత్రుల సమావేశంలో కేంద్ర ఆరోగ్య మంత్రి జె.పి. నడ్డా పాల్గొంటారు.

3. అందరికీ అందుబాటులో ఉండే, సమాన అవకాశాలు కల్పించే, విద్యా వ్యవస్థను నిర్మించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి పునరుద్ఘాటించారు.

4. భారత్-ఈక్వెడార్ దేశాలు ద్వైపాక్షిక సంబంధాల పురోగతి పాటు ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలను సమీక్షించాయి.

PREZ-SURVEKSHAN AWARDS

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు న్యూఢిల్లీలో జరిగే ఒక కార్యక్రమంలో స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు 2026లను ప్రదానం చేస్తారు. ఈ పురస్కారాల ద్వారా దేశంలోని అత్యంత పరిశుభ్రమైన నగరాలను గుర్తిస్తూ, స్వచ్ఛ భారత్ మిషన్-అర్బన్ కు ప్రతీకగా నిలుస్తున్నాయి. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రి మనోహర్ లాల్, ఆ శాఖ సహాయ మంత్రి తోఖన్ సాహు కూడా పాల్గొంటారు.

స్వచ్ఛతా కీ నయీ పెహెల్- బధాయేన్ హాత్, కరేన్ సఫాయ్ సాత్' అనే ఇతివృత్తంతో స్వచ్ఛ సర్వేక్షణ్ 10వ ఎడిషన్ విజయవంతంగా పూర్తయినట్లు గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. 2016లో కేవలం 73 పట్టణ స్థానిక సంస్థలతో ప్రారంభమైన స్వచ్ఛ సర్వేక్షణ్, తాజా ఎడిషన్ నాటికి నాలుగు వేలకు పైగా నగరాలకు విస్తరించిందని పేర్కొంది. పౌరుల అభిప్రాయాలకు మరింత ప్రాధాన్యత ఇవ్వడం, పట్టణ నదీ తీరాల పరిధిని విస్తరించడం, బహిరంగ మలవిసర్జన, మూత్ర విసర్జన నివారణపై ప్రత్యేక సూచికలు, అలాగే పాఠశాలల్లో ప్రవర్తనా మార్పు కార్యక్రమాలు వంటి పలు కీలక చర్యలతో స్వచ్ఛ సర్వేక్షణ్ 2026 రూపొందించబడింది.

NSD

NADDA-SL BIMSTEC

ఈరోజు జరగనున్న తొలి బిమ్‌స్టెక్ ఆరోగ్య మంత్రుల సమావేశంలో పాల్గొనేందుకు కేంద్ర ఆరోగ్య మంత్రి జె.పి. నడ్డా శ్రీలంకలోని కొలంబోకు చేరుకున్నారు. శ్రీలంకలో భారత హైకమిషనర్ సంతోష్ ఝా ఆయనకు స్వాగతం పలికారు. ప్రాంతీయ ఆరోగ్య సహకారాన్ని బలోపేతం చేయడానికి, ఉమ్మడి ప్రజా ఆరోగ్య ప్రాధాన్యతలను ముందుకు తీసుకెళ్లడానికి బిమ్‌స్టెక్ సభ్య దేశాల ఆరోగ్య మంత్రులతో చర్చించేందుకు ఎదురుచూస్తున్నట్లు నడ్డా తెలిపారు. నేబర్స్‌హుడ్ ఫస్ట్, యాక్ట్ ఈస్ట్ దృక్పథంతో, ఆరోగ్యకరమైన, మరింత పటిష్టమైన బిమ్‌స్టెక్ ప్రాంతాన్ని నిర్మించడానికి భారత్ కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రాంతీయ ఆరోగ్య సహకారాన్ని బలోపేతం చేయడంలో శ్రీలంకతో పాటు ఇతర బిమ్‌స్టెక్ దేశాలతో భారతదేశ ఆరోగ్య సంరక్షణ భాగస్వామ్యాన్ని మరింతగా పెంచడంలో ఈ పర్యటన ఒక కీలకమైన ముందడుగు అని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

HEALTH - REGISTRATION FRAMEWORK

భారతదేశంలో అనుబంధ, ఆరోగ్య సంరక్షణ వృత్తులను బలోపేతం చేయడానికి NCAHP ఒక కొత్త రిజిస్ట్రేషన్ విధానాన్ని ప్రతిపాదించింది. నైపుణ్యాల పెంపుదల, సామర్థ్య అంచనా, రెగ్యులర్

రిజిస్ట్రేషన్‌కు మారే ప్రక్రియలకు సంబంధించి ఈ విధానంలో స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నాయని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది.

ప్రతిపాదిత విధానం ద్వారా వృత్తిపరమైన రిజిస్ట్రేషన్‌లో మరింత ఏకరూపత, పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడమే ప్రధాన లక్ష్యమని ఆ శాఖ పేర్కొంది. అలాగే, అర్హులైన అభ్యాసకులు నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా తమ అర్హతలు, సామర్థ్యాలను మెరుగుపరుచుకోవడానికి తగిన అవకాశాలను కల్పించడం కూడా దీని ఉద్దేశం.

తాత్కాలిక రిజిస్ట్రేషన్ కోసం ప్రామాణిక అర్హతా ప్రమాణాలు, విధానాలు, ఆన్‌లైన్ దరఖాస్తు, ధృవీకరణ, ప్రత్యేక గుర్తింపు సంఖ్యలతో రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ల జారీ వంటివి ఈ ప్రతిపాదిత నిబంధనలలోని ముఖ్యాంశాలు. పారదర్శక, భాగస్వామ్య నియంత్రణకు కట్టుబడి ఉన్నందున, అనుబంధ, ఆరోగ్య సంరక్షణ నిపుణులు అలాగే ఇతరుల నుండి డిసెంబర్ 4వ తేదీ వరకు సలహాలు, సూచనలు, అభ్యంతరాలను NCAHP ఆహ్వానించింది.

NSD

PLI-MD

వైద్య పరికరాల దేశీయ తయారీని ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకం PLI-MD కింద ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ పథకాన్ని 2035-36 ఆర్థిక సంవత్సరం వరకు పొడిగించారు. ఈ పథకం కింద అందుబాటులో ఉన్న సుమారు రెండు వేల 700 కోట్ల రూపాయల నిధులను వెచ్చిస్తారు. దరఖాస్తుదారులు 10 రోజుల్లో అందుబాటులోకి రానున్న ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తులను సమర్పించవచ్చు. ఈ పథకం మొదటి దశలో నేర్చుకున్న అనుభవాల ఆధారంగా, దరఖాస్తుదారులు ప్రోత్సాహకాలను క్లెయిమ్ చేయడానికి సంబంధించిన అర్హతా నిబంధనలు, విధానాలలో పలు సరళీకరణలు చేసినట్లు రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

JOSHI - EDUCATION DAY

జాతీయ విద్య దినోత్సవం సందర్భంగా అందరికీ అందుబాటులో ఉండే, సమాన అవకాశాలు కల్పించే, భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే విద్యా వ్యవస్థను నిర్మించడానికి ప్రభుత్వం నిబద్ధత కలిగి ఉందని కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి పునరుద్ఘాటించారు. భారతదేశం నూతన ఆవిష్కరణలు పెంపొందించే, నైపుణ్యాలను బలపరిచే విద్యా విధానం వైపు ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ విద్యా విధానం ప్రతి విద్యార్థిని దేశ పురోగతికి తోడ్పడేలా సన్నద్ధం చేస్తుందని మంత్రి పేర్కొన్నారు.

NSD

JITENDRA- MEETING

భారతదేశ శాస్త్రీయ విజయాలను సాధారణ ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా ఆకర్షణీయమైన కథనాలుగా మార్చవలసిన అవసరం ఉందని భూ విజ్ఞాన శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు. న్యూఢిల్లీలో నిన్న జరిగిన భూ విజ్ఞాన మండలి రెండవ సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహించిన జితేంద్ర సింగ్.. సైన్స్ కమ్యూనికేషన్‌ను మరింత పెంచాలని పిలుపునిచ్చారు. శాస్త్రీయ పురోగతులు, సాంకేతిక ఆవిష్కరణలు, పరిశోధన ఫలితాలను సాధారణ ప్రజలు వాటి ప్రాముఖ్యతను, జాతీయ ప్రాధాన్యతను గుర్తించే విధంగా సరళమైన భాషలో తెలియజేయాలని మంత్రి చెప్పారు.

NSD

INDIA- ECUADOR FOC

భారత్-ఈక్వెడార్ ఆరవ విడత విదేశీ కార్యాలయ సంప్రదింపులు నిన్న న్యూఢిల్లీలో జరిగాయి. భారత ప్రతినిధి బృందానికి విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తూర్పు విభాగం కార్యదర్శి రుద్రేంద్ర టాండన్ నాయకత్వం వహించగా, ఈక్వెడార్ ప్రతినిధి బృందానికి ఆ దేశ విదేశీ వ్యవహారాల మంత్రి అలెజాండ్రో దావలోస్ నాయకత్వం వహించారు. ఇరు దేశాలు ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని సమీక్షించడంతో పాటు, ప్రాంతీయ, ప్రపంచ పరిణామాలపై

అభిప్రాయాలను పంచుకున్నట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. భారతదేశంలో పర్యటించిన సమయంలో దావలోస్.. వాణిజ్య కార్యదర్శి, ఆరోగ్య కార్యదర్శి, ఫార్మాస్యూటికల్స్ విభాగం కార్యదర్శితో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించారు. అలాగే ఆయన భారతీయ వ్యాపార వేదికల ప్రతినిధులను కూడా కలుసుకున్నారు.

NSD

PM-CHESS GM

దేశ నూరవ చెస్ గ్రాండ్‌మాస్టర్‌గా నిలిచిన అనుజ్ శ్రీవాస్తవ్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. ఈ విజయం దేశానికి ఎంతో గర్వకారణమని అన్నారు. భారతీయ చెస్ క్రీడాకారుల అపారమైన ప్రతిభ, అంకితభావం, కృషితో పాటు యువతలో ఈ క్రీడకు పెరుగుతున్న ఆదరణను ఈ విజయం ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు. ఈ ఘనతను మరింతమంది యువత చెస్‌ను ఎంచుకునేలా, అత్యుత్తమ ప్రతిభను కనబరిచేలా స్ఫూర్తినిస్తుందని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. మధ్యప్రదేశ్‌కు చెందిన అనుజ్ శ్రీవాస్తవ్, ఆదివారం ఫిలిప్పీన్స్‌లో జరిగిన ఏడవ ఆసియాన్ ప్లస్ ఇండివిడ్యువల్ ఓపెన్ చెస్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకోవడం ద్వారా ఈ మైలురాయిని సాధించారు. ఈ ఘనతతో భారతదేశం 100 గ్రాండ్‌మాస్టర్ల మైలురాయిని చేరుకుంది.

NSD

GOYAL - BHARAT MOBILITY

ఈ ఏడాది భారత్ ఒక ట్రిలియన్ డాలర్ల ఎగుమతులను సాధించే లక్ష్యాన్ని కలిగి ఉందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ చెప్పారు. న్యూఢిల్లీలో నిన్న జరిగిన భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్ పో 2027 ప్రారంభోత్సవంలో ప్రసంగిస్తూ ఆయన... ఆర్థిక సంవత్సరపు మొదటి ఆరు నెలల్లోనే భారత్ దాదాపు 480 బిలియన్ డాలర్ల విలువైన ఎగుమతులను సాధించిందని, ఇది వార్షిక లక్ష్యంలో 48 శాతానికి సమానమని తెలిపారు. సాధారణంగా ఆర్థిక

సంవత్సరపు రెండవ అర్ధభాగంలో ఎగుమతులు మరింత ఊపందుకుంటాయని పేర్కొంటూ, భారత్ మొత్తం ఎగుమతి పనితీరుపై ఆయన నమ్మకం వ్యక్తం చేశారు.

NSD

TRIPTI MP II 11.11.2026

PM-CHESS GM

Prime Minister Narendra Modi has congratulated Anuj Shrivatri on becoming India's 100th Chess Grandmaster, describing the achievement as a proud moment for the country. In a message on social media, the Prime Minister said India has reached a century in chess. He said the achievement reflects the immense talent, dedication and hard work of Indian chess players, as well as the growing popularity of the game among young people. The Prime Minister expressed hope that the milestone would inspire more youngsters to take up chess and strive for excellence.

Anuj Shrivatri, who hails from Madhya Pradesh, achieved the milestone after winning the seventh ASEAN Plus Individual Open Chess Championship in the Philippines on Sunday. With this achievement, India has reached the landmark of 100 Grandmasters. Chess legend Viswanathan Anand became the country's first Grandmaster in 1988.

India has added five Grandmasters between July and November this year. Before Anuj Shrivatri, Ethan Vaz, Harshvardhan G B, S Ashwath and V Rathnavel had earned the prestigious title.

India is also home to reigning World Chess Champion D. Gukesh, who is set to defend his world title later this month.

<<>> PTI/ 0632

TRIPTI MP-II 11-11-2026

NADDA-SL BIMSTEC

Union Health Minister J P Nadda has arrived in Colombo, Sri Lanka, to attend the first BIMSTEC Health Ministers' Meeting to be held today. He was welcomed by India's High Commissioner to Sri Lanka, Santosh Jha. In a social media post, Mr Nadda said, he looks forward to engaging with health ministers of BIMSTEC member countries to strengthen regional health cooperation and advance shared public health priorities. He added that, guided by Prime Minister Narendra Modi's vision of Neighbourhood

First and Act East, India remains committed to building a healthier and more resilient BIMSTEC region.

The Ministry of Health and Family Welfare said in a separate post that the visit is an important step towards strengthening regional health cooperation and deepening India's healthcare partnership with Sri Lanka and other BIMSTEC nations.

<<>> IANS/ 0738

TRIPTI MP-I 11-11-2026

INDIA- ECUADOR FOC

The sixth round of India-Ecuador Foreign Office Consultations was held in New Delhi yesterday. The Indian delegation was led by Secretary (East), MEA, Rudrendra Tandon and the Ecuadorian delegation was led by Deputy Minister of Foreign Affairs and Human Mobility of Ecuador, Alejandro Davalos. The External Affairs Ministry said that the two sides reviewed the progress of bilateral relations and exchanged views on regional and global developments. During his visit to India, Mr Davalos held bilateral meetings with Commerce Secretary, Health Secretary, and Secretary of the Department of Pharmaceuticals. He also met with Indian business fora.

<><>ARZOO/0718

BISHAL DP-I 11-11-2026

JOSHI - EDUCATION DAY

On National Education Day today, Union Minister of Education Pralhad Joshi has reaffirmed the Government's commitment to building an education system that is inclusive, equitable and future-ready. In a social media post, Mr Joshi said that under the leadership of Prime Minister Narendra Modi India is advancing towards an education framework that nurtures innovation and strengthens skills. The Minister added that this education framework also empowers every learner to contribute to the nation's progress.

<><>SAMARTH/1034 HRS

BISHAL DP-I 11.11.2026

HEALTH - REGISTRATION FRAMEWORK

The National Commission for Allied and Healthcare Professions (NCAHP) has proposed a new registration framework to strengthen allied and healthcare professions in India. The Ministry of Health and Family Welfare said that the framework has clearly defined pathways for skill upgradation, competency assessment and transition to regular registration.

The Ministry said that the proposed framework aims to bring greater uniformity, transparency and accountability to professional registration. It also aims to create structured opportunities for eligible practitioners to enhance their qualifications and competencies in accordance with prescribed standards.

The key features of the proposed regulations include standardised eligibility criteria and procedures for provisional registration, online application, verification and issuance of registration certificates with unique identification numbers and others. The NCAHP has invited comments, suggestions and objections from allied and healthcare professionals, and others till 4th of December as part of its commitment to transparent and participatory regulation.

<><>SAMARTH/DIPENDRA/1047

President Droupadi Murmu will confer Swachh Survekshan Awards 2025-26 at a ceremony in New Delhi today. These awards honour India's cleanest cities, celebrating their outstanding contributions to Swachh Bharat Mission-Urban. Housing and Urban Affairs Minister Manohar Lal, and Minister of State of the Ministry Tokhan Sahu will be present on the occasion. More from our correspondent:

[V/C - SHIVANG - SURVEKSHAN AWARDS - 52 SECS]

"***The Swachh Survekshan 2025-26 awards serve as a celebration of the collective achievements of cities and States and a renewed commitment to sustain on-ground achievements. The Ministry of Housing and Urban Affairs informed that the 10th edition of the Swachh Survekshan on the theme of 'Swachhata Ki Nayi Pehel- Badhayein Haath, Karein Safai Saath' has been successfully completed. It said that Swachh Survekshan has grown from 73 Urban Local Bodies in 2016 to more than four thousand cities in its latest edition. Swachh Survekshan 2025-26 introduced several key enhancements, including greater emphasis***

on citizen feedback, expanded coverage of Urban River Fronts, and focused indicators on prevention of open defection and open urination and behaviour change initiatives in schools. As part of the 10th edition of Swachh Survekshan, Urban Local Bodies were evaluated across 43 indicators spanning 10 key assessment areas. SHIVANG MISRA, AKASHVANI NEWS , DELHI."

<><><>

Government has invited fresh applications under the Production Linked Incentive Scheme for Promoting Domestic Manufacturing of Medical Devices (PLI-MD), which has now been extended up to the year 2035-36. An outlay of approximately two thousand 700 crore rupees available under the scheme will be utilized for the purpose. The applicants can submit applications through an online portal, which will be operational in the next 10 days. The Ministry of Chemicals and Fertilizers said that on the basis of learnings in the first phase of the Scheme, a number of simplifications have been done in the eligibility conditions as well as procedure for claiming incentive by the applicants.

The applicants shall be allowed three years for setting up their manufacturing facilities in any of the four Target Segments (TS) which are medical consumables, disposables and implants, Critical components, high-end medical devices which are presently at a nascent stage of domestic manufacturing and high-end medical devices that are presently only assembled in the country.